

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 11 ఆగష్టు 2024 పేజీలు : 04


# వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛ భారత్ లభ్యమవుతుంది

**- ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



ట్రాక్టర్ నడుపుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణ గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛభారత్ సాధ్యమవుతుందని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు కార్యక్రమాలకు వారు ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో తొలుత పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు పంచాయితీలకు స్వచ్ఛభారత్ మిషన్ పథకం కింద ఐదు ట్రాక్టర్లను మంత్రి పంపిణీ చేస్తూ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి 2014 అక్టోబర్ రెండున స్వచ్ఛ భారత్ ప్రారంభించారన్నారు. 2019లో దేశంలోని గ్రామాలుగా మార్చుటకు ప్రధానమంత్రి మోడీ కృషి చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి స్వచ్ఛభారత్ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, భాగస్వాములు కావాలని పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. దేశంలో 12 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఘన, వ్యర్థ నిర్వహణ, ధ్రువ పదార్థాల నిర్వహణ, గ్రామాలను పరిశీలన చేయుటకు నాడు నియోజకవర్గంలోని ఐదు పంచాయితీలకు ఐదు ట్రాక్టర్లను ఇవ్వడం శుభదాయకమని, దీని వల్ల గ్రామాలు పరిశుభ్రంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. పంచాయితీల ద్వారా తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా చేసి, తదుపరి చెత్త నుంచి సంపదను తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ధర్మవరం మండలంలో రావుల చెరువు, వల్ల కాలువకు, తాడిమర్రి మండలంలో దాడి తోటకు, బత్తలపల్లిలో సంజీవపురం మాల్యవంతం గ్రామాలకు మొత్తం ఐదు ట్రాక్టర్లను ఇవ్వడం జరిగిందని, ఈ వాహనాలతో అధికారుల పర్యవేక్షణతో గ్రామాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చేయాలని తెలుపుతూ ప్రజలకు కూడా స్వచ్ఛభారత పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలలో స్వచ్ఛభారత్ ఆవశ్యకతను గూర్చి గుర్తించుట లక్ష్యమని, ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై మెరుగైన సేవలను అందిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ ఈ స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై కూడా సమీక్ష సమావేశం నిర్వహించి నూటికి నూరు శాతం విజయాన్ని సాధించాలన్న ధీమాతో ఉన్నారని తెలిపారు. అనంతరం జిల్లాలోని వివిధ మండలాల నుంచి ప్రజలు ఆర్డిఓ ఆవరణంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు వినతి పత్రాలను కూడా సమర్పించడం జరిగింది. మీ సమస్యలను తప్పక పరిష్కరిస్తారని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, తహశీల్దారు నటరాజా, ఎంపిడిఓ నబి రసూల్, ధర్మవరం అసెంబ్లీ ఇన్‌చార్జ్ హరీష్‌కుమార్, జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పుడా పీఠం కోసం రాజధానికి నేతల పరుగులు



బోయ రామాంజినేయులు



రామ్‌లక్ష్మణ్



సామకోటి ఆదినారాయణ

**పుట్టపర్తి, ఆగస్టు 10, ప్రభాతవార్త**

ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నామినేటెడ్ పదవులను భర్తీ చేసేందుకు సంసిద్ధం కావడంతో ఆ పదవులను ఆశించే ఆశావాహులు రాజధానికి పరుగులు తీస్తూ అగ్రనేతలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అందులో భాగంగా పుట్టపర్తి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పుడా) పీఠం కోసం పలువురు నేతలు తమదైన శైలిలో పదవి దక్కించుకునేందుకు ప్రత్యేక వ్యూహాలతో ముందుకుసాగుతున్నారు. మరో 10 రోజుల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుండడంతో ఆ పదవులను ఆశించే నేతలు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిల దృష్టికి ఇప్పటికే తమ బయోడేటాను సమర్పించి అధిష్టానంకు సిఫార్సు చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తున్నది.

అంతేకాకుండా శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం, ఆధ్యాత్మిక క్షేత్రమైన పుట్టపర్తి ప్రశస్తాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాగైనా ఈ పదవి పొందేందుకు నేతలు విశ్వప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యనేతలై బ్రాహ్మణపల్లి రామాంజినేయులు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పాటు 1994 నుండి 1998 వరకు పుట్టపర్తి మండల బిసి సెల్ ప్రెసిడెంట్‌గా, 1996 నుండి 2003 వరకు సింగిల్‌విండో ఉపాధ్యక్షులుగా, 2006 నుండి 2011 వరకు రామాంజినేయులు భార్య రాములమ్మ ఎంపిపిగా పని చేశారు. 2014 నుండి ఇప్పటి వరకు రామాంజినేయులు తెదేపా పుట్టపర్తి పట్టణ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా శ్రీసత్యసాయి జిల్లా బోయ సాధికారత కమిటీ ఛైర్మన్‌గా పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అధిక శాతం బోయలకు నామినేటెడ్ పదవులు కేటాయించినప్పటికీ, వాల్మీకి బోయలను తెదేపాను ఆదరించేలా ఆయన నియోజకవర్గంలో ఎమ్మెల్యే విజయానికి ముఖ్యభూమిక పోషించడం జరిగిందని, పార్టీ కోసం తానుచేసిన కృషికి తగిన ఫలితం లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేస్తున్నారు. మొన్నజరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున బోయ సామాజిక వర్గానికి ఎలాంటి ప్రాధాన్యత లభించకపోవడం, పుట్టపర్తి మున్సిపాలిటీ, నియోజకవర్గ వ్యాప్తంగా అధికశాతం బోయవాల్మీకి సామాజిక వర్గం ఉండడంతో పుడాపదవి ఆ సామాజిక వర్గానికే దక్కుతుందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అదే తరహాలో పుట్టపర్తికి చెందిన రామలక్ష్మణ్ సోదరులు కూడా తాము గత సార్వత్రిక ఎన్నికలో తెలుగుదేశం పార్టీ విజయానికి అహర్నిశలుశ్రమించామని, పార్టీ అభివృద్ధికి తమ కృషిని గుర్తించడంతో పాటు యువతరాన్ని దృష్టిలో ఉంచుకొని తమకు ప్రాధాన్యత కల్పించాలని అధినేతల దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలుస్తున్నది. అలాగే 2019లో సామకోటి ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీకిలోకి వచ్చి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నానని, నియోజకవర్గంలో వాడవాడలా ప్రచారం నిర్వహించానని, బిసి కురుబ సామాజిక వర్గానికి చెందిన తనకు తగిన ప్రాధాన్యత లభిసు ఒదని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వీరితో పాటు మరి కొంత మంది నేతలు తాము పార్టీకి అందించిన సేవలను బయోడేటా రూపంలో పార్టీ అధిష్ఠాం దృష్టికి తీసుకెళ్ళి ఈ నామినేటెడ్ పదవి పొందేందుకు విశ్వప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

# అంబేద్కర్ విగ్రహాలను తాకే అర్హత వైసీపీ నేతలకు ఉందా..?

**- అయిదేళ్ల వైసీపీ పాలనలో తీరని అవమానం దళితులకు జరిగింది - ఎమ్మెల్యే ఎంఎస్ రాజు**

**మడకశిర టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

అంబేద్కర్ విగ్రహాలను తాకే అర్హత వైసీపీ నేతలకు ఉందా..? అంటూ ఎమ్మెల్యే ఎంఎస్.రాజు వైసీపీ నాయకులకు ప్రశ్నించారు. శనివారం సాయంత్రం చరవాణి ద్వారా ప్రభాతవార్తతో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ.. ఒక వర్గం ప్రజలను అణగదొక్కే అధికారం మరో వర్గానికి లేదన్నారు. అసమానతలు, వివక్షలు పారద్రోలి సమాజంలో సమానత్వాన్ని సాధించడమే లక్ష్యంగా ప్రజా పాలన సాగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలపడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పిస్తూ ప్రతి ఒక్కరినీ ప్రోత్సమించాలని చెప్పిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాటలను గత అయిదేళ్లలో వైసీపీ నేతలు ఒక్కరోజైనా అనుసరించలేదన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని చెత్తబుట్టలో పడేసి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన ఫ్యూడలిస్టు జగన్‌రెడ్డి అన్నారు. రాజధాని నడి బొడ్డున 30 ఎకరాల విస్తీర్ణంలో అమరావతిలో చేపట్టిన స్మృతి వనాన్ని అర్ధాంతరంగా నిలిపివేసి రాజకీయ ప్రయోజనాల కోసం హడావుడిగా అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేశారు. అమరావతి అంబేద్కర్ స్మృతివనంలో అంబేద్కర్ విగ్రహాల్ని ధ్వంసం చేశారన్నారు. జగన్ పాలనలోనే అన్నారు. రూ.170 కోట్లతో చేపట్టిన అంబేద్కర్ విగ్రహం రూ.404 కోట్లకు చేరింది. ఇందులో కూడా రూ.258 కోట్ల వైసీపీ నేతలు స్వాహా చేసిన ఆరోపణలున్నాయన్నారు. అంబేద్కర్ పేరు కంటే పెద్ద అక్షరాలతో జగన్ పేరు పెట్టుకుని రాజ్యాంగ నిర్మాతనే అవమానించిన తీరుకు నిరసనగా కొందరు జగన్ పేరును తొలగించారన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఉండాల్సి న అంబేద్కర్ పేరు స్థానంలో జగన్‌రెడ్డి పేరు పెట్టడం రాజ్యాంగ నిర్మాతను అనుమానించడం కాదా..? ఆ పేరును తొలగిస్తే అంబేద్కర్ పేరు తొలగించారంటూ చేస్తున్న దుష్ప్రచారంలో ఎటువంటి వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అంబేద్కర్ విగ్రహాలకు కూడా వైసీపీ రంగులు వేశారు. అంబేద్కర్ పేరుతో నిర్మించిన భవనాలను కూడా మార్చి వైసీపీ రంగులు వేశారన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యతో సహా 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి దళిత వర్గాలకు సంక్షేమ ప థకాలు దూరం చేసిన దళిత ద్రోహి జగన్‌రెడ్డి అన్నారు. నిరుపేదల విదేశీ విద్యకు ప్రవేశ పెట్టిన అంబేద్కర్ ఓవర్సీస్ పథకాన్ని నాలుగేళ్లపాటు రద్దు చేసి ఎన్నికల ముందు జగనన్న విదేశీ విద్యా దీవెనగా పెట్టి అంబేద్కర్‌ను అవమానించారన్నారు. సబ్ప్ నిధులు రూ.40 వేలక ఓట్లు దారిమల్లించారన్నారు. 188 మంది దళితులు జగన్‌పాలనలో హత్య చేయబడ్డారు అని అన్నారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీని జగన్ ప్రక్కనే పెట్టుకొని తిరగడం దారుణం అన్నారు. దళితుల లక్షలాది ఎకరాల అసైన్‌మెంట్ భూముల్ని కాజేసిన దళిత ద్రోమి జగన్ పార్టీ అని అన్నారు. మద్యం మాన్పించి, జగనంతో తాగించి ఖజానా నింపాలి సంపద సృష్టించాలి, ప్రజల నుంచి పన్నులు వసూలు చేయాలి, పరిశ్రమలను ప్రోత్సహించాలి జెట్యాక్స్ కోసం పరిశ్రమలను బెదిరించాలి అనే బాటలో జగన్ ప్రభుత్వం పరిపాలన చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో పత్రికలకు స్వేచ్ఛ ఇవ్వాలి. పత్రికలపై కక్ష సాధింపు చర్యలు-సంకెళ్ల జర్నలిస్టులపై దాడులు జరిపారన్నారు. జగన్ ప్రభుత్వంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు, ప్రతి ఎన్నికల్లోనూ అరాచకమే బలవంతంగా ఏకగ్రీవాలు జరిగాయన్నారు.



# ఈ జీవితం ప్రజల కోసమే అంకితం..

**శక్తి ఉన్నంత వరకు సేవ చేస్తా..- పుట్టిన రోజు సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలు**

**- నా ప్రతి అడుగు అనంత అభివృద్ధి వైపే ఉంటుంది- భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు, కేక్ కటింగులు**



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి



రక్తదానం చేస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ప్రజలు కార్యకర్తలు చూపుతున్న అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని, ఈ జీవితం ప్రజలకే అంకితమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం రోజు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు వాడ వాడనా ఘనంగా జరిగాయి. 50 డివిజన్లు, నాలుగు పంచాయితీల పరిధజలో వేడుకలు కని విని ఎరుగని రీతిలో నిర్వహించారు. అర్బన్ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో వేడుకలు నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు నాయకులు, అభిమానులు తరలిరావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు సందడి వాతావరణం నెలకొంది. భారీ గజమాల వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పలువురు కీలక నాయకుల ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాలు ఏర్పాట్లు చేశారు. వీటిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేసిన వారిని, రక్తదానం చేసిన వారిని అభినందించారు. అనంత కార్యకర్తలు తెచ్చిన భారీ కేక్‌ను కట్ చేసి వారికి తినిపించారు. మరోవైపు అన్ని డివిజన్లలోనూ కేక్ కటింగ్‌లు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి, అనాథ శరణాలయాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనపై ఇంతటి అభిమానం చూపుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. భగవంతుని ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నా శక్తి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానన్నారు. పుట్టిన రోజు సందర్భంగా బొకేలు, శాలువాలు తీసుకుని రావద్దని, వాటి స్థానంలో పెన్నులు, పుస్తకాలు తీసుకుని రావాలని చెప్పానని, ఇందుకు అంతా సహకరించారన్నారు. మరోవైపు పర్యావరణ పరిరక్షణలో భాగంగా నా పుట్టిన రోజు సందర్భంగా 10వేల మొక్కలు నాటుతున్నట్లు చెప్పారు. చాలా తక్కువ సమయంలోనే తనపై ఇంత అభిమానాన్ని చూపిస్తున్న ప్రజలకు కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దగ్గుపాటి స్పష్టం చేశారు.

## బూదగవి సూర్యనారాయణస్వామిను దర్శించుకున్న కలెక్టర్



సూర్యనారాయణస్వామిను దర్శించుకున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌ను సత్కరించిన దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన సూర్యనారాయణస్వామి వారిని శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ దర్శించుకున్నారు. సాయంత్రం కలెక్టర్ గ్రామానికి చేరుకోగానే ఆలయ కమిటీ బాధ్యులు, గ్రామస్థులు ఆయనకు ఘన స్వాగతం పలికి క్షేత్ర విశిష్టతను తెలియజేశారు. సూర్యనారాయణస్వామి ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించగా ఆలయ కమిటీ ఛైర్మెన్ సి.చిరంజీవి, సభ్యులు మహేంద్రగౌడ్, సుధాకర్ తదితరులు ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి షాలువాకప్పి పూలమాలతో సత్కరించారు. అనంతరం కలెక్టర్ సూర్యనారాయణస్వామి ఆలయానికి పక్కనే ఉన్న ఆంజినేయస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా సిబ్బంది ఉన్నారు.

## హంద్రీనీవా కాలువకు నిలిచిపోయిన నీటి విడుదల..!



రాగులపాడు గ్రామంవద్దగల పంప్‌హౌస్‌లో పంపులను నిలిపివేయడంతో ఆగిపోయిన ఎత్తిపోతల దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త**

హంద్రీనీవా కాలువకు నీటి విడుదల ఆగిపోయింది. కర్నూల్ జిల్లాలోని 3వ పంప్‌హౌస్‌వద్ద మెయింటనెన్స్ పనుల చేపట్టిన కారణంగా శుక్రవారం నుండి పంపింగ్ నిలిపివేసినట్లు తెలుస్తోంది. పనులు పూర్తి అయిన తరువాత శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత పంపింగ్ పునః ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఆగస్టు 1న శ్రీశైలం జలాశయం నుండి హంద్రీనీవాకు నీటి విడుదల జరుగగా ఈనెల 6వ తేదీ నుండి కాలువలో కృష్ణాజలాలను వజ్రకరూరు మండలం రాగులపాడువద్దగల 8వ పంప్ స్టేషన్ నుండి ఎత్తిపోసి బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి జలాశయానికి తరలిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కాలువకు నీటి పంపింగ్ నిలిచిపోయింది.

# అట్టహాసంగా అనంత నిలయం గృహప్రవేశ వేడుకలు

**- గృహప్రవేశంలో మంత్రి, ఎంఎల్ఏలు - టిడిపి శ్రేణులతో కిక్కిరిసిన మాల్యవంతం**





గృహప్రవేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు, రాప్తాడు ఎంఎల్ఏ పరిటాల సునీత

**బత్తలపల్లి,ఆగష్టు 10 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏలు దివంగత గోనుగుంట్ల అనంతరెడ్డి, గోనుగుంట్ల జయమ్మల తనయుడు రాష్ట్ర టిడిపి కార్యదర్శి గోనుగుంట్ల విజయ్‌కుమార్ దంపతులు నూతనంగా మాల్యవంతం గ్రామంలో నిర్మించిన అనంత నిలయం గృహప్రవేశంలో మంత్రితో పాటు ఎంఎల్ఏలు హాజరయ్యారు. నూతన గృహప్రవేశ ఆహ్వానంతో మాల్యవంతం గ్రామానికి హాజరైన టిడిపి శ్రేణులతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొనింది. శనివారం గోనుగుంట్ల రూపలత, గోనుగుంట్ల విజయ్‌కుమార్‌ల అనంత నిలయం గృహప్రవేశానికి వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, అనంతపురం, కళ్యాణదుర్గం, రాప్తాడు, శింగనమల ఎంఎల్ఏలు దగ్గుబాటి ప్రసాదు, అలిమినేని సురేంద్రబాబు, పరిటాల సునీతమ్మ, బండారు శ్రావణి, అనంతపురం మాజీ మేయర్ మదమంచి స్వరూప, ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరాం దంపతులు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని టిడిపి నేతలు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మాల్యవంతం గ్రామానికి విచ్చేసిన టిడిపి నాయకులతో సందడి వాతావరణం నెలకొంది. గృహప్రవేశానికి హాజరైన వారికి విందుభోజనం ఏర్పాటు చేశారు. గృహ ప్రవేశం అసాంతం అట్టహసంగా జరిగింది. రూరల్ సిఐ ఆరోహణరావు, ఎస్ఐ శ్రీనివాసులులు తమ సిబ్బందితో గ్రామంలో ట్రాఫిక్ సమస్య రాకుండా బందోబస్తు నిర్వహించారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లు మత స్వేచ్ఛకు విరుద్ధం..!

**- ప్రతి పక్షాలు ముక్తకంఠంతో వ్యతిరేకించడంతోనే బిల్లు జేపీసీకు - జేపీసీలో బిల్లును తెలుగుదేశం, జనసేన పార్టీలు వ్యతిరేకించాలి**

**- సామూహిక బిందు సేద్యంపై కూటమి ప్రభుత్వం స్పందించాలి - పార్టీ తాలుకా సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్**



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సరవణ బిల్లు మత స్వేచ్ఛకు విరుద్ధమని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ విమర్శించారు. సీపీఐ పార్టీ ఉరవకొండ తాలుకా కార్యవర్గ సమావేశం శనివారం పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో సీనియర్ నాయకులు గెన్నే మల్లేసి అధ్యక్షతన జరుగగా ఆయనతోపాటు ఉరవకొండ తాలుకా ఇంచార్జ్ బి.కేశవరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంటు సమావేశాల్లో వక్ఫ్ చట్టం 1995 సవరణ బిల్లును ప్రవేశ పెటిందని ఇది రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసే బిల్లని వాపోయారు. ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించి మైనార్టీలకు తమ ఆస్తులను నిర్వహించుకునేందుకు రాజ్యాంగంలోని 30వ అధికరణ వీలు కల్పిస్తుందని ఈ బిల్లు 14 అధీకరణ, 15వ అధీకరణ, 35వ అధీకరణ ఉపయోగపడుతుందని అడ్డుకున్నారన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బలమైన ప్రతిపక్షం ఉండటంవల్ల ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ఆందోళన చేసిన క్రమంలో బిల్లును ప్రభుత్వం జేపీసీకు పంపిందన్నారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీలో ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోవున్న టీడీపీ, జనసేన పార్టీలు వ్యతిరేకించాలన్నారు. వక్ఫ్ ఆస్తులు కాపాడే పద్ధతుల్లో ఆయా పార్టీలు వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామూహిక బిందు సేద్యంను ప్రారంభించాలన్నారు. ఉరవకొండ మండలం ఆమిద్యాల, కూడేరు మండలం ఉదిరిపికొండవద్ద ఉన్న కోట్లాది రూపాయలు విలువచేసే సామాగ్రి ఇప్పటికే ఐదారేళ్ళుగా పాడైపోతున్నాయని దాదాపు 900 కోట్ల రూపాయలు చేసే ప్రాజెక్టును తిరిగి చేపట్టాలన్నారు. సామూహిక బిందు, తుంపర సేద్యం అందబాటులోకి వస్తే ఉరవకొండ నియోజకవర్గంలో 50 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ, పిల్ల కాలువల నిరా ్మణాన్ని చేపట్టాలని ప్రతిపాదిత లక్ష ఎకరాలకు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాలుకా కార్యదర్శి మల్లికార్జున, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నరాయుడు, జిల్లా కమిటీ సభ్యులు మునాఫ్, తాలుకా కార్యవర్గ సభ్యులు, వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్ నాయకులు ముత్యాల శ్రీరాములు, ప్రసాద్, వన్నూరుస్వామి, మలరాయుడు, అరుణ్ షరీఫ్, రాజారెడ్డి, సిద్దేశ్వర, తిమ్మరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలవను సన్మానించిన విద్యాకమిటి ఛైర్మెన్లు, వైస్ ఛైర్మెన్లు...



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం...

**గుమ్మఘట్ట, ఆగస్టు 10 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కలుగోడు గ్రామంలో ఉన్న జెడ్పిహెచ్ఎస్, ఎంపియూపి స్కూళ్ల ఛైర్మెన్లు, వైస్ ఛైర్మెన్లు తదితరులు శనివారం రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఛైర్మెన్లు, వైస్ ఛైర్మెన్లు మాట్లాడుతూ మా పై నమ్మకం ఉంచి మమ్ములని విద్యా కమిటి ఛైర్మెన్లు, వైస్ ఛైర్మెన్లు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలవ సన్నన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు పెంపకం పై హర్షం...

**డి.హీరేహాళ్, ఆగస్టు 10 ప్రభాతవార్త:**

పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలన్న పిలుపుతో రాష్ట్ర డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ నిర్వహణకు నిధులు పెంచడంపై ఓబుళాపురం మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కోరి మల్లికార్జున హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన డి.హీరేహాళ్ మండల కేంద్రంలో వార్తతో మాట్లాడుతూ గతంలో పంచాయితీల్లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు జరుపుకునేందుకు రూ.100, మేజర్ పంచాయితీల్లో రూ.250లు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీన్ని పంచాయితీలకు రూ.10,000లు, మేజర్ పంచాయితీలకు రూ.25,000లుపెంచడం సంతోకరమని ఆయన చేప్పిన విధంగా పంచాయితీ సర్పంచులు ఈ నిధులను వినియోగించాలని ఆయన విన్నవించారు.

## విద్యుత్ స్థంబాలు ధ్వంసం పై ఫిర్యాదు...

**డి.హీరేహాళ్, ఆగస్టు 10 ప్రభాతవార్త:**



విద్యుత్ స్థంబాలు ధ్వంసం చేసిన రైతులు

విద్యుత్తు స్థంబాలు ధ్వంసం చేసిన ఘటనపై విద్యుత్ శాఖ అధికారుల సూచనల మేరకు ఫిర్యాదు చేసినట్లు కాంట్రాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ ఘటన డి.హీరేహాళ్ మండలంలోని పులకుర్తి గ్రామం వద్ద చోటు చేసుకున్నట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యుత్ స్థంబాల ధ్వంసం చేసిన విషయమై విద్యుత్ శాఖ డిఈ, ఈఈ ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్తు స్థంబాల ధ్వంసంకు కారకులైన వారిపై ఫిర్యాదు చేయాలని వారు సూచించడంతో డి.హీరేహాళ్ పోలీస్ స్టేషన్లో ఆయన ఫిర్యాదు చేశారు. విద్యుత్ స్థంబాలు పొలంలో గట్టు సమీపంలో పాతినప్పటికి ఆ పొలాల రైతులైన పరమేశ్వర్, ఎర్రిస్వామి ఈ చర్యకు పాల్పడ్డారని ఆయన ఫిర్యాదులో తెలిపారు. ఈ విషయమై ఎస్సై గురుప్రసాద్‌రెడ్డిని విచారించగా ఫిర్యాదు ఇచ్చినది వాస్తవమేనని రైతులను పిలిపించి విచారించి పూర్తి విషయాలు తెలుసుకున్న తర్వాత చట్టపరమైన చర్యలు చేపడతామని ఆయన చెప్పారు.

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి పల్లకి ఉత్సవం...

**రాయదుర్గం, ఆగస్టు 10 ప్రభాతవార్త:**



స్వామివారి పల్లకి మహోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం.

మండలంలోని మల్లాపురం గ్రామంలో వెలసిన విప్రమలై శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి ఉత్సవం శనివారం ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వచ్చే శనివారంలో నరసింహ స్వామికి పల్లకి ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్బంగా ఆలయ కమిటి గౌరవాధ్యక్షులు రామ్మూర్తి స్వామిజీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి శ్రీలక్ష్మి సమేత స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, ఆకుపూజ, నైవేద్యం పూజలు నిర్వహించారు. అనంతరం పూలతో అలంకరించిన పల్లకిలో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని అధిష్టించి మేళ తాళాలతో ఊరేగించారు. మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు. శ్రావణమాసం తొలి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ కమిటి బళ్లారి నివాసులైన పసుపులేటి లేటు సూర్యప్రకాష్ భార్య వై.రాధమ్మ సహకారంతో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటి అధ్యక్షులు బిఎన్. తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కోశాధికారులు జీఎం. నరసింహులు, ఎస్ఆర్ఎస్ సత్యనారాయణ, కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్, సభ్యులు గురునాథరెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ శుభాకాంక్షలు

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ముదిగల్లు గ్రామం మాజీ కౌన్సిలర్ ధనుంజయ్ కుమారుడు ప్రేమ్ సాయిరాజా, భవన గార్ల వివాహం అనంతపురం బివికెఆర్. ఫంక్షన్ హాల్‌లో జరిగినందున వివాహ వేడుకలకు హాజరైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జునతో కలిసి పాల్గొన్న పట్టణ అధ్యక్షులు డి.శర్మస్ వలి, వివాహ వేడుకలకు నాయకులు గొర్ల గోవిందరాజులు, పాపంపల్లి రామాంజినేయులు క్లస్టర్ ఇన్‌చార్జ్‌మురళీ, రాజశేఖర్, గొల్ల రమేష్, బిజెపి సోమశేఖర్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

## గాలి మరల నుంచి కిందపడి మృతి చెందిన వీరేష్



తల్వారి వాల్మీకి వీరేష్ (ఫైల్‌ఫోటో)

**బెలుగుప్ప, ఆగస్టు 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామం వద్ద గాలి మరలలో ఉన్న లిఫ్ట్ రిపేరీ చేస్తున్న తల్వారి వాల్మీకి వీరేష్(33) ఎస్/ఆఫ్ గాదిలింగప్ప శుక్రవారం రాత్రి మృతి చెందారని ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు వీరేష్ అనే వ్యక్తి సిడికెరి గ్రామానికి చెందిన వ్యక్తి లిఫ్ట్‌ను రిపేరీ చేస్తుండగా ప్రమాదవశాత్తు లిఫ్ట్‌లో నుంచి జారిపడి రక్తగాయాలయ్యాయి. వెంటనే అనంతపురంలో ఉన్న కేఆర్ అండ్ క్యూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారని తెలిపారు. అతనికి భార్య కనకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రంగనాథస్వామిని దర్శించుకున్న ఆర్‌డిఓ రాణి సుస్మిత

**బ్రహ్మసముద్రం, ఆగస్టు 10 ప్రభాతవార్త**



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న ఆర్డిఓ

మండల పరిధిలోని వేపలపర్తి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి దేవాలయంను శ్రావణ మాసం మొదటి శనివారం కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ అధికారిని రాణి సుస్మిత దర్శించుకొని స్వామివారిఇకి పూజలు నిర్వహించారు.



ఆర్డిఓకు పూలమాలతో సత్కరించిన టిడిపి నేతలు గ్రామస్తులు

ఆర్‌డిఓకు టెంపుల్ కమిటీ అధ్యక్షుడు ఈశ్వర్, తెలుగు దేశం పార్టీ నాయకులు వెంకటేష్, భీమప్ప, శివలింగ, చంద్ర, రామకృష్ణ, పనూజారప్ప, తదితర నాయకులు స్వాగతం పలికి వ్రాలవాలతో సత్కరించారు. అనంతరం శ్రీ రంగనాథస్వామి వారికి పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేణుగోపాలస్వామి ఆలయ విశిష్టతను ఆర్డిఓ రాణి సుష్మితకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బ్రహ్మసముద్రం డిప్యూటీ తహశీల్దారు శ్రీనాథరెడ్డి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నాగిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకైతే మాకేంటి

### శెట్టూరు మండల అరణ్య అధికారుల తీరుపై మండి పడుతున్న ప్రజలు

**శెట్టూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త**



పంట పొలాల్లో సంచరిస్తున్న ఎలుగుబంట్లు

మండల పరిధిలోని లక్ష్మంపల్లి పంచాయితీలోఓ చెరువులో స్థానిక నివాసం ఉంటున్న ప్రజల అతి దగ్గరలో ఉన్నటువంటి చెరువులో మూడు ఎలుగుండ్లు మేకల కాపరిపై దాడి చేయడం జరిగింది. ఎలుగుబంటు స్థానిక పంట పొలాల మీద కూడా దాడి చేయడం చాలా సందర్భాల్లో రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కానీ ఇవేమీ పట్టనట్టుగా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దాడిలో గాయపడ్డ మేకల కాపరి స్థాని ఆర్ఎంపి డాక్టర్ దగ్గర ప్రథమ చికిత్స తీసుకొని మెరుగైన చికిత్స కోసం, కర్ణాటక రాష్ట్రం పావగడకు వెళ్లడం జరిగింది. ఎన్నోసార్లు స్థానిక అధికారులకు విన్నవించినా కూడా కనీసం అధికారులు అవగాహన సదస్సులు కూడా నిర్వహించకపోవడంతో స్థానిక ప్రజలు నాయకులు మండి పడుతున్నారు. తాలూకా వ్యాప్తంగా ఎలుగుబంట్ల, సంచారం ఎక్కువ అవుతుందని, పత్రికలు, మీడియాకు తెలియజేస్తున్న కూడా అరణ్య అధికారులు, ఏ మాత్రం స్పందించకపోవడం ప్రశ్నార్థకం. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రభుత్వ నినాదంతో ముందుకెళ్తున్న తరుణంలో పచ్చని చెట్లు స్థానిక అధికారుల అండదండలతో కొంత మంది వ్యాపారస్తులు వాటిని కూల్చి బొగ్గుల రూపంలో ధనాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ బొగ్గుల వ్యాపారం మండల వ్యాప్తంగా కోట్లల్లో జరుగుతుందని సమాచారం. కనీసం ఇప్పటికైనా అరణ్య అధికారులు స్పందించి ఎలుగుబంట్ల భారి నుంచి సామాన్య ప్రజలు రైతులను కాపాడాలని, అరణ్యంలో చెట్లు నరికి వేతను కూడా అరికట్టాలని గ్రామ పంచాయితీ ప్రజలు కోరుకుంటున్నారు.



కూల్చిన చెట్లను తరలిస్తున్న దృశ్యం

## మేకల మందపై చిరుత దాడి

**కంబదూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మేకల మందపై దాడి చేయడంతో మృతి చెందిన మేక

మేకల మందపై చిరుత పులి దాడి చేసిన ఘటన కంబదూరు మండల కేంద్రంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. మేకలను మేతకు తీసుకెళ్లి తిరిగి వస్తుండగా మిరియాల వెంకటేషులు అని కాపరికి సంబంధించిన మేకలపై చిరుత దాడి చేయగా కొన్ని మేకలు చనిపోవడంతో మరికొన్ని తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో సుమారు తమకు 50వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు పశువుల కాపరి మీడియాకు తెలియజేశారు. కావున అడ్మిసన్ అధికారులు న్యాయం చేయాలని బాధను వ్యక్తం చేశారు. రైతులు పొలాల్లోకి వెళ్లాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ బీట్ అధికారి రామేశ్వరమ్మ ఘటన స్థలానికి చేరుకుని చిరుతపులి దాడిలో మృతి చెందిన మేకల కళేబరాలను పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రైతుకు న్యాయం జరిగే విధ:గా చర్యలు తీసుకుంటామన్నారు. కావున రైతుల పశువుల కాపర్లు చిరుత సంతరించే ప్రాంతాల్లో వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో చిరుతల సంచరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.

## దేవాలయాల్లో శ్రావణమాసం పూజలు



శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

**అమడగూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త**

శ్రావణమాసం పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో, మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీకోదండరామస్వామి ఆలయంలో, శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో. పిచ్చలకొండ వీరాంజనేయస్వామి ఆలయంలో, అమడగూరు అభయాంజనేయస్వామి ఆలయంలో, బిల్లూరు శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని టెంకాయలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు తమ నూతన వాహనాలకు ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. హాజరైన భక్తులకు అర్చకులు పంచామృతం, ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## మహావిష్ణువు అలంకరణలో శ్రీపేటా వేంకటరమణస్వామి



**హిందూపురం టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

శ్రావణమాసం తొలి శనివారం సందర్భంగా పట్టణంలోని శ్రీపేటా వేంకటరమణస్వామి ఆలయంలో స్వామివారు మహావిష్ణువు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. శ్రావణమాసం తొలి శనివారం కావడంతో పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంలో ఆలయంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

## ఈ నెల 13న వాహనాల బహిరంగ వేలం

**కంబదూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త**

కంబదూరు సెబ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను ఈ నెల 13వ తేదిన ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సెబ్ సీఐ టర్కీ బాషా శనివారం ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. కావున వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా 300 రూపాయలు చెల్లించి టోకెన్ నెంబర్ తీసుకొని వేలంలో పాల్గొనాలని ఆయన తెలియజేశారు.

## శ్రావణమాసం మొదటి శనివారం నాగులకు పాలాబిషేకం...

### - భక్తులతో కిటకిటలాడిన నాగుల కట్ట....

**కణేకల్లు, ఆగస్టు 10 ప్రభాతవార్త:**



నాగులకు పూజలు చేస్తున్న మహిళలు...

కణేకల్లు మండల కేంద్రం చెరువు కట్టపై వెలసిన నాగుల దేవతలకు శ్రావణమాసం మొదటి శనివారం సందర్బంగా నాగులకు పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నాగులకు ప్రతి ఏటా శ్రావణమాసం శనివారంలో భక్తులు ఉపవాస దీక్షలో ఉండి చెరువు కట్టపై ఉన్న నాగదేవతల దగ్గర మట్టితో నాగ ప్రతిమలను తయారు చేసుకొని నాగులకు నైవేద్యంగా నల్ల నువ్వులు, చలిపిండి నైవేద్యంగా పెట్టి ప్రతిష్టించిన నాగదేవతలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్త బట్టలు పెట్టుకోవడం ఇక్కడి ప్రజలకు ఆనవాయితీగా ఉంది. శనివారం రోజున మొదటి వారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో నాగళ్లతో కట్టకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఇంటి నుండి తెచ్చుకున్న ప్రసాదాన్ని నైవేద్యంగా స్వీకరిస్తారు. చెరువు కట్టపై ప్రకృతి నాగుల విగ్రహాలు అతి పూరాతనమైన వని చాలా ముహిమగల దేవతలని ప్రజల నమ్మకం. ఈ శ్రావణ మాసంలో ఆంధ్ర నుండే కాక కర్ణాటక బళ్లారి, శివమొగ్గా, హోస్పేట్ తదితర ప్రాంతాల నుండి నాగులకు పాలు పోసి మొక్కులను తీర్చుకొనడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎఎసి కమిటీని దృష్టిలో ఉంచుకుని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.జయరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధి గురించి, కమిటీ వారితో పూర్వ విద్యార్థుల మధ్య సంభాషణ, గత మీ అనుభవాలు, కళాశాల అభివృద్దికి మీ సలహాలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాదాపు 50 మంది పాల్గొన్నారు. ఈ నెల 21, 22వ తేదీన జరుగు న్యాక్ బృందం పర్యటనలో పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కళాశాలకు మంచి గ్రేడ్ వచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాక్ కోఆర్డినేటర్ డాక్టర్ సూర్య నాగిరెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ మల్లికార్జున, ఆలుమిని అసోషియేషన్ సెక్రెటరీ డాక్టర్ శ్రీదర్, అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ శేషయ్య, రాధాకృష్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన పూర్వపు విద్యార్థులు

## 32వ స్టోర్ డీలర్లను వేదింపులకు గురి చేస్తున్న రెవెన్యూ అధికారులు

**బెలుగుప్ప, ఆగస్టు 10 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో జీడిపల్లి గ్రామంలో 32వ స్టోర్ డీలర్‌బ్రహ్మయ్యను వేదింపులకు గురి చేస్తున్నారని పత్రికా విలేకర్ల వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. అందులో భాగంగా శుక్రవారం రోజు గ్రామానికి రెవెన్యూ అధికారులు డిప్యూటీ తహశీల్దారు హుస్సేన్‌పీరా రెవెన్యూ అధికారులు విఆర్ఓ లాగిన్ నుంచి 32 క్వింటాళ్ల 12 కేజీలను ప్రజలకు పంపిణీ చేశారు. మిగిలిన బియ్యం 43 క్వింటాళ్ల 63 కెజీలు ఉన్నాయని తెలిపారు. శనివారం రెవెన్యూ అధికారులు వెళ్లి తనికీ చేయగా 43 క్వింటాళ్ల 56 కెజిలు ఉన్నట్లు గుర్తించి మిగిలిన 7 కెజిలు తక్కువగా ఉన్నాయని ఆ స్టోర్ డీలర్‌ను శనివారం రోజు ప్రశ్నించారు. అందుకుగాను విఆర్ఓ లాగిన్లఓ ఉన్నప్పుడు మీ బృందం వచ్చి పంపిణీ చేశారు. మరల నన్ను 7 కెజిలు ఎక్కడికెళ్లాయని అడిగారు. దానికి అతను రెండు రోజుల నుంచి తనిఖీలో భాగంగా వేదింపులకు గురి చేస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ రెండు జుల్లో పంచనామా, కేసు కూడా నమోదు చేయకుండా ఆ రేషన్ బియ్యాన్ని ఇతరులకు అప్పగించాలని చెబుతున్నారు. అందుకుగాను కలెక్టర్ ఉత్తర్వుల మేరకు నేను వారికి అప్పగిస్తానే తప్పా నేను మాత్రం అప్పగించనని వాపోయాడు.

## శ్రీసత్యసాయి జిల్లా వైఎస్ఆర్‌టిఎ నూతన అధ్యక్షులుగా పి.వి.రమణా రెడ్డి



వైఎస్ఆర్‌టిఎ నూతన కార్యవర్గం దృశ్యం

**పుట్టపర్తి, ఆగస్టు 10, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా వైఎస్ఆర్‌టిఎ నూతన అధ్యక్షులుగా పి.వి.రమణా రెడ్డిన్ని, ప్రధాన కార్యదర్శిగా ఎం.ఇంద్రప్రసాద్‌లను ఏకగ్రీవంగాఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లా కమిటీ ఏర్పాటై 2 సంవత్సరాలు పూర్తి కావడంతో రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్.జంషీద్ ఆధ్వర్యంలో ఈ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని, జిఓ నెం 53 ప్రకారం పనిసర్దుబాటు కల్పించాలని, ఏ మండలములోని మిగులు ఉపాధ్యాయులను ఆ మండలం లోనే అవసరమైనచోటుకు సర్దు బాటు చేయాలని, ఉపాధ్యాయులకు విద్యేతర కార్యక్రమాలు తగ్గించాలని, పిఆర్‌సిని వెంనే అమలు చేయాలని, నెలనెలా ప్రమోషన్స్ చేపట్టాలని కోరారు. నూతన కార్యవర్గం ఉపాధ్యాయ సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి నాయకులు అలీ, ప్రతాప్ రెడ్డి, గోవింద రెడ్డి, రమణ, ప్రసాద రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి,మధు, రామ్మోహన్ రెడ్డి, రామిరెడ్డి, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, రాజగోపాల్ సుదర్శన్ రెడ్డి, సురేస్, జయరామ్ రెడ్డి, కేశవ్ రెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, ఓం ప్రకాష్, జమీర్, శ్రీనివాస రెడ్డి, మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఆర్థిక సహాయం

### - జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి

**ధర్మవరం రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

పట్టణంలోని తారకరామాపురానికి చెందిన వికలాంగుడైన నాగేంద్రకు ఆర్థిక ఇబ్బంది ఉన్నందువలన, ఆ కుటుంబానికి పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మిరియాల లక్ష్మీనారాయణ కడపల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాధితులు మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగేంద్ర ఆటోతో జీవనం కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, ఆటోల ఆదాయం కూడా తక్కువగా రావడం వల్ల, నలుగురు పిల్లలు యొక్క జీవనం కొరకు ఆర్థిక సహాయం అడగడం జరిగిందని తెలిపారు. తదుపరి చిలకం మధుసూధన్‌రెడ్డికి నాగేంద్ర కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన చట్టాలను అవగాహన చేసుకోవాలి

### - హైకోర్టు అడ్వకేట్ ఎస్.సుభాన్

**అనంతపురం కల్చరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త**



హైకోర్టు న్యాయవాది ఎస్. సుభాన్

భారతీయ న్యాయ సంహిత కొత్త నేర చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి వచ్చాయి. బ్రిటీస్ వలస పాలన కాలం నాటి పాత చట్టాలకు భారతప్రభుత్వం చరమగీతం పాడిందని, మూడు నేర చట్టాల స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చిందని హైకోర్టు అడ్వకేట్ ఎస్.సుభాన్ పేర్కొన్నారు. ఈయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు అమలులో ఉన్న భారతీయ శిక్షాస్మృతి (ఐపిఎస్) నేర శిక్షాస్మృతి సిఆర్‌పిసి 1973, భారత సాక్షాధార చట్టం 1872, స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎన్ఎస్), భారతీయ సాక్ష్య అధ్యయన (బిఎస్) చట్టం 2024 జులై 1 నుంచి అమలులోకి వచ్చాయన్నారు. నేర న్యాయ వ్యవస్థలో సమగ్ర మార్పులలో కొత్తగా నేర చట్టాలను తీసుకువచ్చాయని భారత హోంమంత్రి అమిత్‌షా గతంలోనూ చెప్పారు. కొత్త చట్టాల్లో ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనం ఇచ్చారు. రాజద్రోహం లాంటి కొన్ని పదాలను తొలగించారు. దేశానికి వ్యతిరేకంగా జరిగే దాడులను చేర్చారు. పాత చట్టంలో హత్యను 302 సెక్షన్‌లో పేర్కొనగా కొత్త చట్టంలో దాన్ని తీసుకొచ్చారు. బిఎన్ఎస (103) సెక్షన్ మర్డర్, బాడీ అఫెన్స్ (304) బిఎన్ఎస్ (105), ఐపిసిలోని 19 నిబంధనలను తొలగించారు. కొత్తగా 20 నేరాలను చేర్చారు. కొత్తగా ఆరు నేరాల్లో సమాజ సేవా శిక్ష విధించారు. రూ.5వేలలోపు దొంగతనాలకు సమాజ సేవ శిక్ష విధిస్తారు. 23 నేరాల్లో తప్పనిసరి కనీస శిక్ష విధించారు. బిక్షాటన మానవ అక్రమ రవాణాను నేరుగా పేర్కొన్నారు. భారతీయ నాగరికత సురక్ష సమితి (బిఎన్ఎన్ఎస్) మెజిస్ట్రేట్ విధించే జరిమానా పరిమితి పెంచారన్నారు. ఘోరమైన నేరాల్లో చేతులకు బేడీలు వేసి నబంధనను చేర్చారు. దేశమంతా జీరో ఎఫ్ఐఆర్ ఎలక్ట్రానిక్ పద్దతిలో చేర్చారు. సెక్షన్ 173 (1)(2). మూడేళ్లలోపు శిక్షలు పడే కేసుల్లో అరెస్టుకు సీనియర్ పోలీసు అధికారులు ముందస్తు అనుమతి తప్పినిసరిగా స్పష్టం చేశారు. మొదటి 4 నుంచి 60 రోజులు రిమాండ్‌లో 15 రోజుల పోలీస్ కస్టడీకి అనుమతి ఇచ్చారు. అయితే బెయిల్ ఇవ్వడానికి ఇది అడ్డంకి కాదని స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ శాస్త్ర వేత్తలు నేర దృశ్యంలో భౌతిక సాక్ష్యాలను గుర్తించడం, సేకరించడం, మూల్యాంకనం చేయడంలో సహాయపడవచ్చన్నారు. అదే విధంగా క్రైం సెక్షన్ క్రైం ఎగనెస్ట్ ఉమెన్ సెక్షన్354(ఎ)=బిఎన్ఎస్ 75,77బిఎన్ఎస్, రేప్ ఐపిసి 376 (బిఎన్ఎస్ 64), సిఆర్‌పిసి నోటిస్ 41(ఎ)బిఎన్ఎస్ 35(3, 4, 5, 6). తదితర చట్టాలపై అవగాహన కల్పించారు.

## చేతికొచ్చి పత్తి పంట ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

### - నష్టపోయి కన్నీటి పర్యంతమైన రైతన్న కుటుంబం

### - న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు

**అగళి, ఆగస్టు 10 ప్రభాతవార్త**



పత్తి పంటను ధ్వంసం చేసిన దృశ్యం

మండల పరిధిలోని కెంకెర గ్రామానికి చెందిన నరసింహరాజు అష్ట కష్టాలు పడి పత్తి పంటను సాగు చేశారు. పత్తిపంటకు రోజూకూలీలు పని చేయాలి. గారాబంగా పత్తిపంటను పెంచుకున్నాడు. అది ఒక ఎకరా పండితే మంచి లాభం రైతుకు వస్తుంది. మూడు నెలలకోసారి పత్తిపంట దిగుబడి వస్తుంది. ఆ విధంగా పంట చేతికి వచ్చే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి పత్తి చెట్లను ధ్వంసం చేశారని రైతు నరసింహరాజు కుటుంబం కన్నీటి పర్యంతమయ్యారు. పంట చేతికి వచ్చే సమయంలో తన ఎదుగుదలను చూసి ఈ విధంగా చూశారని, పంటలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి న్యాయం చేయాలని నరసింహరాజు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాదాపు 1.50 లక్షల వరకు పంట నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

## ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం



ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన సందర్భంగా 13వ డివిజన్ ఉమానగర్‌కు చెందిన టిడిపి నాయకులు రాగే శ్రీనివాసులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఆయన ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసి శుభాకాంక్షలు త ఎలిపారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి వద్ద రోగుల బంధువుల కోసం ఆసుపత్రి ఆవరణంలో రాగే శ్రీనివాసులు అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా రాగే శ్రీనివాసులు మాట్లాడుతూ.. అన్నదాన కార్యక్రమం అనేది పేదల కడుపు నింపే ఓ బృహత్తర క ఆర్యక్రమం అని మా అభిమాన నాయకుడు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జన్మదినం రోజు నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. పండుగల సమయంలో ఉత్స వాలు ముగిసిన అనంతరం పేదలకు అన్నదానం చేయడం అనేది హిందువుల సంప్రదాయంగా వస్తుందని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా మా ఎమ్మెల్యే దగ్గుపాటికి పుణ్యఫలం సిద్ధిస్తుందని శ్రీనివాసులు కాంక్షించారు. మా అన్న దగ్గుపాటి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మరిన్ని పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగార్జున, కొండ, నాగరాజు, విల్సన్, రాము, రాజేష్, రంజిత్, సమీర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటికు జన్మదిన శుభాకాంక్షలు

- శిరిశాల రాంబాబు

**అనంతపురం రూరల్, ఆగస్టు10 ప్రభాతవార్త:**



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటీ ప్రసాద్‌కు జన్మదిన సందర్భంగా శనివారం ఆయన నివాసంలో శిరిశాల అంజి, శిరిశాల రాంబాబు, శిరిశాల మల్లిక,సిరివాటీ శీనా,మోతి మాధవ, తాడికొండ రాము, మురళి, రాజులు ఎమ్మెల్యేకు పుష్ప గుచ్చాం అందజేసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

1974 ఆగస్టు 10న స్థాపించిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నేటికీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యా శ్రేయోభిలాషులకు అందరికీ ఆవిర్భావ స్వర్ణోత్సవ శుభాకాంక్షలు యుటిఎఫ్ జిల్లా శ్రాఖ పక్షాన తెలియజేస్తున్నామన్నారు. ఈసందర్భంగా యుటిఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య మాట్లాడుతూ.. గడిచిన 50 సంవత్సరాలు యుటిఎఫ్ ఏర్పరచుకోవడంలో సమైక్యాంధ్రగా ఉండాలని తెలుగుజాతి ఐక్యంగా ఉంఆలని క్యాదర్ల వారీగా ఉన్న వారిని ప్రాంతాల వారీగా ఉన్న వారందరినీ ఐక్యంగా కలుపుతూ, విచ్ఛిన్నకర విధానాలకు వ్యతిరేకంగా ఏకపక్ష విధానాలను వ్యతిరేకంగా అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా ఏర్పడినటువంటి ఈ సంఘం రాష్ట్రంలో అగ్రగామి సంఘంగా, అప్రతిహతంగా దూసుకుపోవడంలో కీలక పాత్ర వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య, రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, సీనియర్ నాయకులు మహ్మద్ జీలాన్, నాగేంద్ర, వివిధ మ ండలాల నాయకులు నాగేంద్ర, పవన్‌కుమార్, ఆదిశేషయ్య, కొండప్ప, మహ్మద్‌గౌస్, బికె.నారాయణ, వెంకటనాయుడు, గంగాధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించిన టిడిపి నేతలు నలబోలు మధు, రమేష్



చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నలుబోలు మధు రాయల్, ఆర్టీసి మాజీ గౌరవాధ్యక్షులు, రాయలసీమ బలిజ సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షులు తొండపునాటి రమేష్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జన్మదిన సందర్భంగా గజమాలతో సత్కరించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నలబోలు మధు రాయల్, తొండపు నాటి రమేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం, చెట్లు నాటడం, చీరలు పంపిణీ, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆంజినేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. దగ్గుపాటి ప్రసాద్ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతపురం ప్రజల మనసులు గెలుచుకున్న దగ్గుపాటి ప్రసాద్ మరింత ముందుకు వెళ్లాలని కోరారు. ప్రజలందరి ఆశీస్సులు ఆయనకు ఉండాలని ఉద్దేశ్యంతోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు నలుబోలు మధు రాయల్, తొండపు నాటి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జోగి రాజేంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అల్ట్రాటెక్ లైమ్ స్టోన్ గనికి 5 స్టార్ రేటింగ్

**అనంతపురం కల్చరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

అల్ట్రా టెక్ సిమెంట్ లిమిటెడ్‌కు చెందిన పన్నెండు లైమ్ స్టోన్ మైన్స్-2022-23 ఆర్థిక సంవత్సరానికి ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ద్వారా 5 స్టార్ రేటింగ్ పొందాయి. ఈ అవార్డులను 2024న ఆగస్టు ఢిల్లీలో బొగ్గు, గనుల శాఖ మంత్రి బహుకరించారు. అవార్డు పొందిన పన్నెండు గనులలో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలోని తుమ్మలపెంట లూమ్ స్టోన్ గని ఒకటి. ఇది ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్, అల్ట్రాటెక్ ఇంటిగ్రేటెడ్ యూనిట్‌లో భాగం. ఈ యూనిట్ ఈ అవార్డును గెలుపొందడం ఇది వరుసగా రెండోసారి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బొగ్గు, గనుల శాఖ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి భారత్‌లోని అతిపెద్ద సిమెంట్, రెడీ-మిక్స్ కాంక్రీట్ కంపెనీ అయిన అల్ట్రా టెక్‌ని మైనింగ్, భారతదేశపు మైనింగ్ రంగానికి దోహదపడిన అన్ని అంశాలలో ఆదర్శ ప్రాయమైన పనితీరును ప్రదర్శించినందుకు సత్కరించారు. సన్మాన కార్యక్రమంలో బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర, దూబే కూడా పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎర్రకోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎంపికైన మెడికోలు

- మెడికోలు పరిణిత సాయి, హర్ష శ్రీ విష్ణులను అభినందించిన ప్రిన్సిపాల్

**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త ప్రతినిధి**



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

భారతదేశ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఢిల్లీలోని ఎర్రకోటలో నిర్వహించే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంబిబిఎస్ చదువుఉతన్న ఎజి.పరిణిత సాయి, కె.హర్ష శ్రీ విష్ణులు ఎంపికైనట్లు మెడికల్ కళాశాల ప్రనిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్మాణిక్య రావు తెలిపారు. ఎన్ఎస్ఎస్ సమాజ సేవా కార్యక్రమాల్లో మేరి మట్టి మేరా దేశ్, అమృత వాటిక, రక్తదానం, మ ఒక్కలు నాటే కార్యక్రమం, అవయవ దానం, కూచిపూడి, భరత నాట్యం, శాస్త్రీయ సంగీతం తదితర అంశాలలో ప్రావీణ్యాన్ని గుర్తించి డాక్టర్ ఎన్టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం తరుపున ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ డాక్టర్ నరసింహం, రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త డాక్టర్ వివేకానందలు మా విదా ర్యుల ప్రతిభను గుర్తించి సెలెక్ట్ చేశారని ప్రిన్సిపాల్ తెలిపారు. 20 మంది యువకులకు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించగా అందులో మా అనంత వైద్య విద్యార్థులు ఇద్దరు సెలెక్ట్ కావడం హర్షణీయమన్నారు. విద్యార్థులను ఎన్ఎస్ఎస్‌లో ఇలాంటి అవకాశాలు వచ్చేలా ప్రోత్సహిస్తున్న మా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు అభినందనీయుడు అన్నారు. ఈ నెల 11వ తేదిన విద్యార్థులు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి భవనం దగ్గర ఇంటర్నేషనల్ యూత్ హాస్టల్‌లో 13, 14, 15 మూడు రోజులు ఆతిథ్యం తీసుకోనున్నారు. ఢిల్లీలోని ముఖ్య ప్రదేశాలని ఉచితంగా చూపించడం, ఆ రోజు జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం, పరేడ్‌ను స్పెషల్ గాలరీలో ప్రత్యేక ఆహ్వానితులుగా తలికించి ఉపరాష్ట్రపతి భవన్‌లో విందుకు హాజరవుతారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీ నాయుడు తెలిపారు.

## శ్రీ సత్యమ్మ తల్లికి జలాభిషేకం

**తాడిపత్రి అర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**



శ్రీసత్యమ్మతల్లికు జలాభిషేకం చేస్తున్న దృశ్యం

తాడిపత్రి పట్టణంలోని గాంధీకట్ట సమీపంలో వెలసిన శ్రీసత్యమ్మతల్లికి శనివారం 101 బిందెలతో జలాభిషేకం నిర్వహించారు. జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా వుండాలని ప్రార్థిస్తూ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీసత్యమ్మతల్లికి జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పివి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు జంగంరెడ్డి అంకాల్‌రెడ్డి, బిజెపి నియోజకవర్గం కన్వీనర్ రంగనాథరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు, ఒబిసి మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ రామాంజినేయులు, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ గంగాధర్‌యాదవ్, మాజీ జిల్లా లీగల్‌సెల్ నాయకులు ఆదిశేషారెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, బిజెపి సంచారజాతుల జిల్లా కన్వీనర్ భద్రయ్య, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకంబగిరి, శివారెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

## నేడు ఓబులేసుకోనలో స్వాతినక్షత్రం పూజలు

**తాడిపత్రిరూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మండలంలోని ఓబులేసు కోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆదివారం స్వాతినక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. స్వామివారి జన్మనక్ష త్రం స్వాతినక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు స్వామివారికి సుప్రభాతసేవ, నవకలశ స్నపన, తిరుమంజన సేవ, తోమాలసేవ, సహస్ర నామార్చానసేవ, మహా నివేదన శాత్తుమొరై, మహామంగళ హారతి, తీర్థప్రసాద వినియోగము, శ్రీవారి కళ్యాణోత్స వం, ప్రాకారోత్సవం, తదితర పూజా కార్య క్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి ఉత్స వ విగ్రహాలను పల్లకిలో వుంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని అర్చకులు తెలియచేశారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు.

## స్కూల్ కమిటీ చైర్మెన్ ఎన్నిక



పాఠశాల కమిటీ చైర్మెన్‌గా ఎన్నికైన బాలాజీ నాయక్, వైస్ చైర్మెన్ శివ శంకర నాయక్

**నల్లచెరువు, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రాజమౌలిపల్లి తండా నందు ఎంపిపి స్కూల్ కమిటీ ఎన్నికలు ప్రధానోపాధ్యాయులు శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా చైర్మెన్‌గా బి. బాలాజీ నాయక్, వైస్ చైర్మెన్‌గా బి. శివనాయక్‌లను పిల్లల తల్లిదండ్రులు సమక్షంలో ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బి. నాగేంద్రనాయక్, అనీల్, సాయి, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ లక్ష్మి ప్రసాద్

**అనంతపురం అర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**



ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న డా.ఎంపి లక్ష్మి ప్రసాద్

నగరంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ జన్మదిన వేడుకలను టిడిపినేతలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేకు టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మి ప్రసాద్ పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దగ్గుపాటి అభిమానులు పార్టీ ఆఫీసులో దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌కి అభినందనలు తెలియజేస్తూ రక్తదాన శిబిరంలో పాల్గొని వారి అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా అనంతపురం పట్టణంలోని అన్ని డివిజన్లలోనే కాకుండా వేడుకలు కాశీ మహా పుణ్యక్షేత్రంలో కూడా జరిగాయని తెలిపారు. లక్ష్మి ్మ ప్రసాద్ మాట్లాడుతూ.. ఎ మ్మెల్యే భవిష్యత్తులో మంచి ఉన్నతమైన పదవులు అలంకరించాలని వారికి ఆ దేవదేవుని కాశీ విశ్వనాథుని ఆశీస్సులు ఘనంగా ఉండాలని కాశీలో 300 మందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు.

## ఆసుపత్రిలో వెలువడే వ్యర్థ పదార్థాలను శాస్త్రీయ పద్ధతిలో డిస్పోస్ చేయాలి

- డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఈబి దేవి



మాట్లాడుతున్న డి ఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఈబి దేవి

**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి అనంతపురం పట్టణంలోని ప్రైవేట్ యశోధ ఆసుపత్రి తనిఖీ చేయడం జరిగింది. ఆసుపత్రిలో వచ్చేటువంటి వ్యర్థ పదార్థాలను సక్రమమమైన పద్ధతిలో డిస్పోజ్ చేయడం లేదని ఫిర్యాదులు అందడంతో డిఎం అండ్ హెచ్‌ఓ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్‌ఓ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం ఆసుపత్రిలో వెలువడేటువంటి వ్యక్త పదార్థాలను బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వారితో అనుసంధానమైన శాస్త్రీయ పద్ధతిలో వ్యక్త పదార్థాలను డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వ్యర్థ పదార్థాలను రకాలుగా విభజించుకొని పసుపు రంగు, ఎరుపు రంగు, నీరం రంగు, పంచర్ ప్రూఫ్ కమర్లలో వేయాలని వేసేందుకు ఏ రంగు చెత్తకుండీలో ఏ చెత్త వేయాలో విభజించుకుని అందులో వేసి బయోమెడికల్ డిస్పోజల్ ప్రాంతానికి ఒప్పందం ప్రకారం పంపివేయాలని ఆదేశించారు. బయోమెడికల్ వేస్ట్ ప్రమాదకరమైనవని పారవేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని తెలియజేశారు. ఆసుపత్రుల యాజమాన్యం ఆసుపత్రులలో వెలువడే వ్యర్థ పదార్థాలను శాస్త్రీయ పద్ధతిలో డిస్పోస్ చేయక పోతే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## గంపమల్లయ్య స్వామికి ప్రత్యేక పూజలు

**శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త**



గంపమల్లయ్య స్వామికి పూజలు చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఆనందరావు పేట గుమ్మేపల్లికి అతి దగ్గరలో వెలసిన గంపమల్లయ్య స్వామి కొండలో తొలి శ్రావణ శనివారం సందర్భంగా గంప మల్లయ్య స్వామికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎత్తైన కొండలు, దట్టమైన అడవుల్లో వెలిసిన గంప మల్లయ్య స్వామిని దర్శించుకోవడానిక శ్రావణ మాసంలో జరిగే అక్కడి హారతి కార్యక్రమాన్ని వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. దేవునికి నైవేద్యం, హారతి, ఇవ్వడాన్ని చూసి భక్తులు తమ పడ్డ ప్రయాణ కష్టాన్ని మరిచిపోతారు. 3వ శ్రావణ శనివారం జిల్లా వ్యాప్తంగా గంపమల్లయ్యస్వామి భక్తులు కొండకు తరలి రానున్నారు.

## ఆటో ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి

**కూడేరు, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మృతి చెందిన వ్యక్తి

కూడేరు మండలం కరుట్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కూలీలు గత జులై నెల 29వ తేదీ జల్లిపల్లి గ్రామానికి ద్రాక్ష చెట్లు కటింగ్ చేయడానికి కూలీలు బయల్దేరి వెళ్లడం జరిగింది. జల్లిపల్లి టోల్‌గేట్ సమీపంలో జరిగినటువంటి ఆటో ప్రమాదంలో కరుట్లపల్లి గ్రామానికి చెందిన, కూలీలు అలాగే ఇప్పేరు గ్రామానికి సంబంధించిన ఎర్రిస్వామి అలాగే కరుట్లపల్లి గ్రామానికి చెందిన పవన్‌కుమార్‌కు తలకు తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిల్స పొందుతూ శుక్రవారం ఆగస్టు 9న క రుట్లపల్లి గ్రామానికి చెందిన యువకుడు వన్నూరు స్వామి మరణించినట్లు సమీప బంధువులు తెలియజేశారు. మిగతా ఇద్దరు కూలీలు చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ కూలీల కుటుంబాలను ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు ఆదుకోవాలని కరుట్లపల్లి ఎస్సీ కాలనీ వాసులు, పలువురు కోరుతున్నారు. కూడేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



మంత్రి సత్యకుమార్‌తో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్‌కుమార్ నూతన గృహ ప్రవేశానికి శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మ ంత్రి సత్యకుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్‌లతోకలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరయ్యారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసి ఏపి పత్ర సంక్షేమ సంఘం నాయకులు



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి పూల బొకేను అందిస్తున్న దృశ్యం

**శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ఏపి పత్ర సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. పత్ర కులస్తులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నియోజకవర్గంలో పత్ర కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను చట్ట సభల్లో పత్రకులస్తులకు ప్రత్యేక కార్పోరేషన్ కోసం పోరాడాలని వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

# చేనేత చేయూతతో ప్రతిభకు పట్టం

- వరుసగా 5 ఉద్యోగాలు సాధించిన పూజారి జయకృష్ణ
- నేతకార్మికుని కుమారుడి విజయగాథ
- 1 నుండి 10వతరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం
- ఆర్డీటి సహకారంతో ఇంటర్, డిగ్రీ పూర్తి

**యాడికి, ఆగస్టు 10 ప్రభాతవార్త**



పూజారి జయకృష్ణ

అతనో సామాన్య చేనేత కార్మికుడు. చేనేత వృత్తిలో ఒకవైపు తన కుటుంబాన్ని పోషిస్తూ మరోవైపు తన పిల్లలను విద్యావేత్తలను చేయాలనే దృఢ సంకల్పంతో మగ్గం పని చేస్తూ నిత్యకృషివలుడని నిరూపించుకున్నారు ఆ చేనేత కార్మికుడు పూజారి తిరుపతయ్య. అతని కుమారుడే పూజారి జయకృష్ణ. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం సమీపంలోని పూజారి తిరుపతయ్య చేనేత కార్మికునిగా కుమారుడు పూజారి జయకృష్ణను 1వతరగతి నుండి 10వ తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివించాడు. 2012-13 సంవత్సరంలో పాఠశాలలో ప్రథమ స్థాయిలోనూ, మండలంలోనే విశేష ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సంపాదించాడు. విద్యార్థి కుటుంబనేపథ్యం, ఆర్థిక పరిస్థితి, విద్యార్థి కనబరిచిన ప్రతిభ తదితరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆర్డీటి అధికారులు తమ సంస్థ తరుపున ఉచితంగా ఇంటర్, డిగ్రీలో చేయూతనిస్తూ ప్రోత్సహించారు. తనకు లభించిన ఆ మాత్రం చేయూతను, ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుని కళాశాల అధ్యాపకుల సూచనలు, సలహాలు సద్వినియోగం చేసుకుని జయకృష్ణ అత్యుత్తమంగా కళాశాల పరీక్షల్లో విజయవంతంగా ప్రథమస్థాయిలో ఉత్తీర్ణుడయ్యాడు. అనంతరం ఉద్యోగ అన్వేషణలో భాగంగా వివిధ ప్రైవేటు శిక్షణ కేంద్రాల్లో అత్యుత్తంగా శిక్షణ పూర్తి చేసుకుని వరుసగా సౌత్‌ఇండియన్ బ్యాంకు హైదరాబాద్‌లో, గ్రామీణబ్యాంకు కర్ణాటకలో, కెనరా బ్యాంకు, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాలో పూజారి జయకృష్ణ ఉద్యోగాలు సాధించి తన విశేష ప్రతిభకను చాటుకున్నాడు. ప్రస్తుతం రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు ఏపి చేనేత కార్మిక సంఘం నాయకులు మాయకుంట్ల మోహన్ తెలిపారు. ఇంతటి విశేష ప్రతిభ కనబరిచిన పూజారి జయకృష్ణను, అతని కుటుంబసభ్యులకు ఏపి చేనేత సంఘం నాయకులు, సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇంటర్, డిగ్రీ విద్యను పూర్తి చేసుకున్న పూజారి జయకృష్ణ మొదటల్లో అనంతపురంలోని శ్రీధర్ బ్యాంకు కోచింగ్ సెంటర్‌లో, నంద్యాలలోని శ్రీగురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకుని వివిధ బ్యాంకుల్లో 5 ఉద్యోగాలు సాధించాడు. 2022లో సౌత్‌ఇండియన్ బ్యాంకు హైదరాబాద్‌లో, 2024లో గ్రామీణబ్యాంకు కర్ణాటకలో, కెనరా బ్యాంకు, కర్ణాటకలో, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా కర్ణాటకలో, ప్రస్తుతం రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగం సాధించిన పూజారి జయకృష్ణకు, అతని కుటుంబానికి ఏపి చేనేత కార్మిక సంఘం యాడికి తరుపున అభినందనలు తెలిపారు.

## ఎనిమిది పోస్టులకు 110 దరఖాస్తులు..

- అభ్యర్థులు మాత్రం 32 మందే
- ముగిసిన దరఖాస్తుల స్వీకరణ గడువు
- సోమ, మంగళవారం దరఖాస్తుల పరిశీలన

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**




అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో తాజాగా ఖాళ్ళ అయిన ఎనిమిది సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టుల భర్తీకి జిల్లా క లెక్టర్ పేరుతో నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. అందులో ఏఎమ్‌ఓ, జిసిడిఓ, అసిస్టెంట్ ఏఎంఓ (జనరల్), అసిస్టెంట్ ఏఎంఓ (కన్నడ), అసిస్టెంట్ సిఎంఓ, అసిస్టెంట్ అలెస్కో, అసిస్టెంట్ ఐఈడి, ఏఎస్ఓ పోస్టులకు ఈ నెల 9వ తేది వరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు ఇచ్చారు. దరఖాస్తులు స్వీకరణ గడువు శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. మొత్తం 110 దరఖాస్తులు వచ్చాయని, అభ్యర్థులు మాత్రం 32 మందేనని, ఒక్కొక్కరు రెండు నుంచి ఐదు పోస్టులకు దరఖాస్తులు చేసుకోవడంతో దరఖాస్తుల సంఖ్య పెరిగిందని, అభ్యర్థుల సంఖ్య తగ్గిందని సమగ్ర శిక్ష ఇన్‌చార్జ్ ఏపిసి నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తులను సోమ, మంగళవారం హెచ్‌ఎంలతో పరిశీలన చేయిస్తామన్నారు. ఆ తర్వాత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకెళ్తామన్నారు. అయితే నోటిఫికేషన్‌లో అసిస్టెంట్ ఐఈడి పోస్టు ఖాళీగా చూపించారు. కానీ ఆ పోస్టులో పని చేస్తున్న షమ నేటికీ కొనసాగుతోంది. ఆమెను రాష్ట్ర అధికారులు గత నెలలో మాతృశాఖకు రీ ప్యాట్రేషన్ చేశారని తెలిసింది. కానీ ఇంత వరకు ఎందుకు రిలీవ్ చెయ్యలేదో నోటిఫికేషన్ ఇచ్చిన అధికారులకే తెలియాలి. అలాగే గతంలో సమగ్ర శిక్షలో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్స్‌గా పని చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం చేయడం, తన పర్యవేక్షణ కూడా ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. అయితే ఈ పోస్టుల భర్తీ ప్రక్రియను జిల్లా కమిటీ ఈ ఏడాది ఏప్రిల్‌లో విద్యాశాఖ కమిషనర్ ఇచ్చిన నిబంధన ప్రకారంగానే చేస్తారా.. ? లేదా...? అన్నది వేచి చూడాల్సిందే.

04ATP13_04ATP13.qxd 10-08-2024 PM 11:06 Page 1



# అంజనీ పుత్రుడా వీరాంజినేయ




ప్రత్యేక అలంకరణలో మురడి ఆంజినేయస్వామి, అంజన్న ఆలయం వద్ద ఎస్సై, సిబ్బంది పహారా

**డి.హీరేహాళ్, ఆగస్టు 10 ప్రభాతవార్త:**
అంజనీ పుత్రుడి నామస్మరణం మారు మోగింది. శ్రావణ మాసం మొదటి శనివారం కావడంతో భక్తులు స్వామివారి నామస్మరణంతో మొక్కులు తీర్చుకున్నారు. డి.హీరేహాళ్ మండలంలోని మురడి గ్రామంలో ప్రసిద్ధి చెందిన ఆంజినేయస్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసంలో ఆనవాయితీగా వస్తున్న మూడూ ఆంజినేయస్వామిల దర్శనంలో భాగంగా భక్తులు మురడి ఆంజినేయస్వామిని దర్శించుకొని అనంతరం బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు ఆంజినేయస్వామిని దర్శించుకుని, గుంతకల్లు సమీపంలోని కసాపురం ఆంజినేయస్వామి దర్శనం కు వెళ్లారు. మురడిలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో బందోబసునత ఏర్పాటుచేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టి ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రించారు. రెండవ శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రభుత్వ రంగ సంస్థలకు సెలవు కావడంతో మూడు ఆంజినేయస్వాముల దర్శనం కోసం భక్తుల రద్దీ పెరిగింది. శ్రావణ శనివారం పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. పూజల్లో భాగంగా అర్చకులు రామాంజినేయులు బృందం వేకువజామునే స్వామిరిని శుభ్రపరిచి ప్రత్యేకంగా అలంకరించి సుప్రభాత సేవతో స్వామివారికి పుష్పాబిషేకం, కుంకుమార్చన లాంటి పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు.

స్వామివారి ఆలంకరణ తదితర పూజా కార్యక్రమాలు ఈఓ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు నిర్వహించారు. మురడి ఆంజినేయస్వామి వారి దర్శనం కోసం జిల్లాలో పలు ప్రాంతాలతో పాటు సరిహద్దున ఉన్న కర్ణాటక ప్రాంతంలోని పలు ప్రదేశాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు.

# జర్నలిస్టులకు అన్ని విధాలా అండగా ఉంటాం

**- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**



జర్నలిస్టులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త**
జర్నలిస్టులను అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంకు సంబంధించిన నగదు మొత్తాన్ని అక్రిడేషన్ జర్నలిస్టులకు స్వయంగా ఎమ్మెల్యే చెల్లించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో వాటికి సంబంధించిన ఛలానాలను పత్రికా విలేకరులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేను ఎల్లప్పుడూ పాత్రికేయులకు అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ అవసరం వచ్చినా నన్ను సంప్రదించాలని కోరారు. హెల్త్ స్కీం రెన్యూవల్ చేసుకోవడం ద్వారా రిపోర్టర్ల జీవితాలకు కొంత భద్రత ఉంటుందని అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపియు డబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, నియోజకవర్గ నాయకులు బాలరాజు, బాలరంగారెడ్డి, నారాయణస్వామి, షేర్‌ఖాన్, లక్ష్మినారాయణ, షేక్షావలి, కిష్ట, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం చేయడం దేవుడిచ్చిన వరం

**- ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, ఆగస్టు 10 ప్రభాతవార్త**
ప్రజలకు వైద్యం చేసే అవకాశం ప్రతి ఒక్కరికీ రాదని అది దేవుడిచ్చిన వరమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో నూతనంగా అన్ని ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన గండికోట సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని, శ్రీ సత్య చిన్న పిల్లల ఆసుపత్రిని శనివారం మంత్రి సత్యకుమార్‌ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. అనంతపురం, కర్నూలు, బెంగుళూరు లాంటి నగరాలకు వెళ్లకుండా ఆధునిక సదుపాయాలతో ఆసుపత్రి ధర్మవరంలో ఏర్పాటు చేయడం సంతోషకర పరిణామం అన్నారు. ధర్మవరంలో ఏ ప్రజా ప్రయోజిత సంస్థలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినా తాను సంపూర్ణ సహకారాలు అందిస్తానని సత్యకుమార్ భరోసా ఇచ్చారు. వైద్య వృత్తిని ఎంచుకున్న ప్రతి వైద్యుడు సేవాభావంతో పని చేయాలని, ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే పేదలకు రాఖీ ఇవ్వాలని ఆయన ఆసుపత్రి యాజమాన్యంకు సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రితోపాటు చిలకం మధుసూధన్‌రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి బ్రహోత్సవాలు



ఎమ్మెల్యేకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరిస్తున్న ఆలయ ఈఓ రవీంద్రరాజు



స్వామివారి దర్శనం చేసుకున్న తిరుపతి రిటైర్డ్ కలెక్టర్ వెంకటరమణారెడ్డి, కుటుంబ సభ్యులు

**నల్లచెరువు, ఆగష్టు 10, ప్రభాతవార్త:**
మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన, ప్రమాణాలకు పేరు పొందిన శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు శ్రావణమాసం సందర్భంగా మొదటి శనివారం కావడంతో స్వామివారి దర్శనం కోసం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. ఆలయ ఈఓ రవీంద్రరాజు, ఆలయ అర్చకులు ఆంజనేయదాస్, ధనుంజయ, రుశేంద్ర, పూజేంద్రదాస్‌లు సాంప్రదాయబద్ధంగా ఎమ్మెల్యే కందికుంటను పూర్ణకుంభ కలశంతో ఆహ్వానించి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ఈఓ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను దుశ్శాలువతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్, సర్పంచ్ హర్షవర్ధన్‌నాయుడు, సర్పంచ్ పంచరత్నమ్మ, మాజీ ఎంపిపి మాబు సాహెబ్, మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, అశ్వర్థనాయుడు, కరే రవిశంకర్, ఆలయ సలహాదారుడు రామాంజినేయులు, నాసు నరసింహులు, ఎద్దుల అంజినప్ప, సతీష్‌నాయుడు, గుప్తా ప్రసాద్, సోమ్లానాయక్, కమలమ్మ, కృష్ణానాయక్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న ఎస్పీ

**-స్వామివారి చిత్రపటం అందించి సత్కారం**



లక్ష్మినరసింహస్వామిను దర్శించుకున్న జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణకు శ్రీవారి చిత్రపటాన్ని అందిస్తున్న అర్చకులు, ఆలయ సిబ్బంది

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త**
మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామిను శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ దర్శించుకున్నారు. ఎస్పీ ఆలయానికి చేరుకోగానే ఆలయ సిబ్బంది ఆలయ సాంప్రదాయం మేరకు స్వాగతం పలికారు. ప్రధానాలయంలో లక్ష్మినరసింహస్వామిను దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించుకున్న ఎసీ ్పకు అర్చకులు, ఆలయ సిబ్బంది క్షేత్ర విశిష్టతను తెలియజేశారు. ఎస్పీను షాలువాకప్పి పూలమాలతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ సురేష్‌బాబు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ కంట్రోల్ రూంలో నిర్వహిస్తున్న అన్ని విభాగాలను మరింత బలోపేతం చేయండి

**- ప్రజలకు మెరుగైన సేవలందించడమే జిల్లా పోలీసు శాఖ లక్ష్యం**
**- పోలీస్ కంట్రోల్ రూం డయల్ 100, సైబర్ క్రైం తదితర విభాగాలను విజిట్ చేసిన జిల్లా ఎస్పీ**
**- జిల్లా కేంద్రంలో ఉన్న సిసికెమెరాలను కమాండ్ కంట్రోల్ ద్వారా వీక్షించి పలు సూచనలు చేసిన ఎస్పీ**



కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ,



పోలీసు అధికారులకు సూచనలు సలహాలు అందిస్తున్న దృశ్యం

**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త ప్రతినిధి**
జిల్లా పోలీస్ కంట్రోల్ రూంలో నిర్వహిస్తున్న అన్ని విభాగాలను మరింత బలోపేతం చేయాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించడమే జిల్లా పోలీసు శాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ పేర్కొన్నారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహిస్తున్న పోలీస్ కంట్రోల్ రూం, డయల్ 100, సైబర్ క్రైం తదతర విభాగాలను జిల్లా ఎస్పీ ఈ రోజు విజిట్ చేశారు. ఆయా విభాగాల పనితీరు, నిర్వహణపై సమీక్ష చేశారు. వీటి నిర్వహణలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయాలనే ఉద్దేశ్యంతో ఎస్పీ ఈ విభాగాలలో పని చేస్తున్న ప్రతీ సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణల కోసం ఏర్పాటు చేసిన సిసికెమెరాలను కమాండ్ కంట్రోల్ ద్వారా వీక్షించి పలు సూచనలు చేశారు. అనంతపురం నగరంతోపాటు అన్ని మున్సిపల్ పట్టణాలలోని శివారు ప్రాంతాలు ్సఐతం కవర్ అయ్యేలా సిసి కెమెరాలను సిద్ధం చేసి నిఘా ఉంచాలన్నారు. ప్రజలు ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లే సమయంలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం జిల్లాలో ఏవిధంగా నడుస్తుందో, ఎన్నిక కెమెరాలు పని చేస్తున్నాయో అడిగి తెలుసుకోవడంతోపాటు మరింత మెరుగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీతోపాటు అదనపు ఎస్పీ ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎస్బీ సిఐ ఇందిర పోలీస్‌కంట్రోల్ రూం సిఐ దేవానంద్, సైబర్ సెల్ సిఐ షేక్ జాకీర్‌లు వెళ్లారు.

# ఎర్రకోటలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని



విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**
ఢిల్లీలోని ఎర్రకోటలో పంద్రాగస్టు వేడుకలకు ఎస్కేయూనివర్సిటీ తరపున ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బికాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థిని ఎస్.శ్రీలత పాల్గొంటున్నందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.జయరామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ విద్యార్థిని అక్కడ మార్చ్ ఫాస్ట్, పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. మన రాష్ట్రం, మన యూనివర్సిటీ తరుపున మన కళాశాల ఎ న్ఎస్ఎస్ విద్యార్థిని పాల్గొంటుండటం ఎన్ఎస్ఎస్ అధికారులైన డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రవిశంకర్, విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సూర్య నాగిరెడ్డి, రాధాకృష్ణ, గురు మోహన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ని కలిసిన పంచాయితీ రాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వైవిబి.రాజేంద్ర ప్రసాద్



పెమ్మశాని చంద్రశేఖర్‌తో వైవిబి రాజేంద్ర ప్రసాద్

**శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త**
కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌రావుని గుంటూరులోని ఆయన కార్యాలయంలో జాతీయ పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి.రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి కార్యనిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి గుంటూరు శ్రీనివాసులు తదితరులు కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ని గత వైసీపీ ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు 10441 కోట్ల రూపాయలు పంచాయితీ నిధులు దారి మల్లించారని ఆ నిధులు మాకు తిరిగి పంచాయితీకి బదిలీ చేయాలని అలాగే రాష్ట్రంలో గత ప్రభుత్వం పంచాయితీల వ్యవస్థని తీవ్రంగా నష్టపరిచారని ఇప్పుడున్న ఎన్డీయే ప్రభుత్వం గ్రామీణ, పంచాయితీలకు అత్యధిక నిధులు ఇచ్చి గ్రామీణ, పంచాయితీలను ఆదుకోవాలని రాష్ట్రంలో ఉపాధిహామీని పంచాయితీ వ్యవస్థలోకి తీసుకురావాలని ఉపాధిహామీని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని ఆయనని కోరడమైంది. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, చుక్క ధనుంజయ్య, నిట్టూరు శివాజీ, విజేత లక్ష్మి ్మ, వసుధ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో డిజిటల్ లైబ్రరీ ప్రారంభించిన ఆర్డిటి సంస్థ నిర్వాహకులు మ్యాంఛో ఫెర్రర్



డిజిటల్ లైబ్రేరీని ప్రారంభిస్తున్న మాంఛో ఫెర్రర్



డిజిటల్ లైబ్రేరీ వద్ద మాంఛో ఫెర్రర్ తదితరులు

**ధర్మవరం, ఆగస్టు 10 ప్రభాతవార్త**
ధర్మవరం ఆర్డిటి స్పోర్ట్ ్స సెంటర్‌లో కంప్యూటర్, లైబ్రరీ రూంలను ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛూఫెర్రర్, డోనర్ ప్రేమ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బత్తలపల్లి రీజినల్ డైరెక్టర్ ప్రమీల అధ్యక్షతన జరిగింది. అంతేకాకుండా ఈ ప్రోగ్రామ్‌లో పిల్లలు బాగా చదువుకొని గేమ్స్ బాగా నేర్చుకుని ఒలంపిక్స్ స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం ఏరియా టీం లీడర్ శ్రీనివాసులు, కోచ్ ఏరియా సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాలు రావు..ఎఫ్‌పీ షాపుల్లో బియ్యం వేయరు..!

**- ఉరవకొండ మండలంలో ఉచిత బియ్యం పంపిణీ ఇష్టారాజ్యం - పట్టించుకునేవారే లేరని వాపోతున్న రేషన్‌కార్డు లబ్దిదారులు**






గత ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పంపిణీ కోసం ఏర్పాటు చేసిన ఎండీయూ వాహనం

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త**
ఉరవకొండ మండలంలో ప్రజా పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారైంది. గత ప్రభుత్వం ఇంటివద్దకే రేషన్ పంపిణీ చేయడానికిగాను తీసుకొచ్చిన ఎండీయూ వాహనాలు కాలనీల్లోకి ఎప్పుడొస్తాయో స్పష్టతలేక, ఎఫ్‌పీ షాపుల్లో బియ్యం పంపిణీ జరుగక రేషన్ కార్డు లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉరవకొండ మండలంలో గత కొన్ని నెలలుగా ఈ పరిస్థితులు నెలకొన్నా పట్టించుకునేవారే లేకపోవడంతో పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే...ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా గత నాలుగైదు నెలలుగా కేంద్రం అందిస్తున్న ఉచిత బియ్యం మినహా కందిపప్పు, చక్కెర ఇతరత్రా నిత్యవసరాల ఊసే లేదు. అయితే ఉచిత బియ్యం కూడా సక్రమంగా పంపిణీ జరుగకపోవడంతో పేదల బియ్యం పక్కదారి పడుతోందని తెలుస్తోంది. రేషన్‌కార్డు లబ్దిదారులు రేషన్ కోసం గంటల తరబడి ఎఫ్‌పీ షాపులవద్ద వేచి ఉండే పరిస్థితులను రూపుమాపాలన్న ఆలోచన గత వైఎసా ్సర్‌సీపీ ప్రభుత్వం రేషన్‌కార్డు లబ్దిదారులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు అందించడానికి ఎండీయూ వ్యవస్థను తీసుకొచ్చింది. అయితే అమలులో లోపాల కారణంగా ఎండీయూ వాహనాల వ్యవస్థ ప్రారంభం నుండే విమర్శల పాలైంది. ఎండీయూ వ్యవస్థ వచ్చిన తరువాత ఇంటింటికీ కాకపోయినా ఇదివరకు కనీసం వీధుల్లో ఏదో ఒకచోట వాహనాలు నిలిపి పంపిణీ చేసేవారు. అయితే సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుండి అడిగేవారు లేరని పంపిణీ ఇష్టారాజ్యంగా కొనసాగుతూ వస్తోంది. నూతన కూటమి ప్రభుత్వం ఎండీయూ వ్యవస్థను కొనసాగిస్తుందా లేక నిలిపివేస్తోందో స్పష్టత లేకపోవడంతో పంపిణీ అస్తవ్యవస్థమైంది. మండలంలో 13 ఎండీయూ వాహనాలు ఉండగా కొన్ని వాహనాల్లో నాలుగైదు క్వింటాళ్ల బియ్యం లోడ్ చేసుకోవడం వీధుల్లోకి వెళ్లి ఆ బియ్యం అయిపోయేంత వరకు పంపిణీ చేయడం వెళ్లిపోవడం పరిపాటిగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బియ్యం కోసం ఎండీయూ వాహనాల వద్దకు వెళితే స్టాక్ అయిపోయింది మళ్లీ వస్తామని కొందరు ఆపరేటర్లు వెళ్లిపోతున్నారని ఆపై ఇటువైపు తిరిగి చూడరని రేషన్‌కార్డు లబ్దిదారులు వాపోతున్నారు. గత్యంతరం లేక ఎఫ్‌పీ షాపువద్దకు వెళ్లితే ఇక్కడ పంపిణీ చేయమని ఇది కేవలం గోదాము మాత్రమేనని చెప్పి వెనక్కు పంపుతున్నారని లబ్దిదారులు వాపోతున్నారు.

బహిరంగ మార్కెట్‌లో సన ్న బియ్యం కిలో 50 రూపాయలు దాటిందని అంత ధర పెట్టి కొనలేక, ప్రభుత్వం అందించే ఉచిత బియ్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సామన్య పేద, మధ్యతరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు పంపిణీ చేయకుండా బియ్యాన్ని కొందరు వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోందని ఆ బియ్యాన్ని కర్నాటకకు తరలించుకొని సొమ్ము చేసుకొంటున్నారని ఈ విషయమై ఎన్నిమార్లు తహశీల్దార్ కార్యాలయంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. రెవిన్యూ అధికారులు ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టి రేషన్‌కార్డు లబ్దిదారులకు క్రమం తప్పకుండా నిత్యవసరాల పంపిణీ జరిగేలా వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.